స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

వివేకానందుడికి నివాళులర్పించిన వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు

షాద్‌నగర్‌లో స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

షాద్‌నగర్‌లో స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్‌టౌన్, జనవరి 12: నేటితరం యువతకు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం ఫరూఖ్‌నగర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని, యువత ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలన్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్, బస్వం, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, జమృత్‌ఖాన్, కృష్ణ, సత్తయ్య, అశోక్, మురళీమోహన్ పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలి

మహనీయుల అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని రైతుకాలనీలోని స్వామి వివేకానంద విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానందుడి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదివి స్ఫూర్తిని పొందాలన్నారు. కార్యక్రమంలో యువ సత్తాయూత్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

యువతా మేలుకో..

యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలంటూ స్వామి వివేకానందుడి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకుసాగాలని కేశంపేట మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని రైతుకాలనీలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, నాయకులతో కలిసి నివాళులర్పించారు. కొందుర్గు మండలం పర్వతాపూర్‌లో ఆదివారం నిర్వహించిన క్రీడా పోటీలను సీనియర్ నాయకుడు నారాయణరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్ పటేల్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, మల్లేశ్ పాల్గొన్నారు.

వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

చేవెళ్లటౌన్ : నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తెలిపారు. వివేకానంద జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్యే రత్నం వేర్వేరుగా నివాళులర్పించారు. అదే విధంగా కేజీఆర్ గార్డెన్‌లో వివేకానంద జయంతిని వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాలతికృష్ణారెడ్డి, చేవెళ్ల సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, డైరెక్టర్లు నరేందర్, రాములు, మాజీ ఉప సర్పంచ్‌లు యాదయ్య, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు రమేశ్‌గౌడ్, రాములుగౌడ్, వైభవ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలి

కడ్తాల్ : స్వామి వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వివేకానంద-యువజన సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన, స్వామి వివేకానంద జయంతిలో వివిధ పార్టీల, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వివేకానంద ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, వివేకానంద యూత్ అధ్యక్షుడు మాధవులు, నాయకులు బీచ్యానాయక్, భిక్షపతి, రామచందర్‌నాయక్, కుమార్, మహేశ్, మన్యా, మహేశ్, బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, శేఖర్, నాగార్జున, నాగరాజు, చంద్రశేఖర్, భరత్‌యాదవ్, మురళీ, వేణు, భాస్కర్ పాల్గొన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్ : జాతీయ యువత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సిటీలో, ఆదివారం స్వామి వివేకానంద విగ్రహాన్ని సంస్థ చైర్మన్ శేషగిరిరావు ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఈడీ రమేశ్, ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై స్కూల్ ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తారామతిపేటలో..

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి తారామతిపేటలో పాపయ్యగౌడ్ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డుల్లోనూ ఆయా ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

నందిగామ మండల కేంద్రంలో ..

నందిగామ : నందిగామ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని ఆదివారం మై భారత్ ప్రతినిధి దాసరి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో యువసత్తా అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు రాంరెడ్డి, కృష్ణ, మాధవచారి, సతీశ్, రాములు, నవీన్, శ్రీనివాస్, గోపి, నర్సింహ పాల్గొన్నారు.

షాబాద్‌లో

షాబాద్ : మండలంలో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని షాబాద్, కుమ్మరిగూడ, బోడంపహాడ్, మన్‌మర్రి, తాళ్లపల్లి, నాగరగూడ, కక్కులూర్ తదితర గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. అదే విధంగా షాబాద్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్: వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఆమనగల్లులో వివేకానంద విగ్రహం వద్ద..

ఆమనగల్లు : పట్టణంలోని వివేకానంద విగ్రహానికి ఏబీవీపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ రహదారి గుండా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, బీజేపీ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్, కౌన్సిలర్లు విజయ్‌కృష్ణ, విక్రం రెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు మల్లేశ్, భరత్, నాయకులు సురేశ్, సాయి, మల్లేశ్, సుమన్, తరుణ్, శివ, సాయి, శంకర్, బద్రు, పూర్వ ఏబీవీపీ నాయకులు శ్రీను, రాజు, లక్ష్మణ్, శ్రీను, సిరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రావులపల్లిలో..

చేవెళ్ల రూరల్ : యువజన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రాంచంద్రయ్యగౌడ్, ముడిమ్యాల్ పీఏసీఎస్ డెరెక్టర్ కేసారం నరేందర్ స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో స్వామి వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ యువనాయకుడు రవీందర్‌యాదవ్

కడ్తాల్: మండల కేంద్రంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న యువజన సంఘాల నాయకులు

పెద్దఅంబర్‌పేట : తారామతిపేటలో..

చేవెళ్ల రూరల్ : రావులపల్లిలో నివాళులర్పిస్తున్న రామచంద్రయ్యగౌడ్, నరేందర్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్

ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటాం

షాద్‌నగర్, జనవరి 12: ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణయాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం చౌదరిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని, సమన్వయంతో పని చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. సమావేశంలో మండలాధ్యక్షుడు ఆఫీజ్, నాయకులు నారాయణరెడ్డి, బాబురావు, అన్ని గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

భవనంపై నుంచి పడి

భవన కార్మికుడు మృతి

మొయినాబాద్, జనవరి12: భవనం పైనుంచి పడి ఓ భవన కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి రెవెన్యూలోని ఓ వెంచర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బీహార్ రాష్ట్రం సహస్ర జిల్లా మరళి బసంతపూర్ గ్రామానికి చెందిన సురేందర్ ఠాకూర్ (48)అతడి తమ్ముడు రాజేశ్‌ఠాకూర్ భార్య, పిల్లలను బీహార్‌లోనే ఉంచి మొయినాబాద్‌కు వచ్చారు. అజీజ్‌నగర్ గ్రామంలో ఓ షెడ్‌లో ఉంటూ కనకమామిడి రెవెన్యూలోని ఓ వెంచర్‌లో నిర్మిస్తున్న భవనంలో సెంట్రింగ్ చెక్క పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం 7 గంటలకు అన్నదమ్ములు పనికి వెళ్లారు. అదే సమయంలో మొదటి అంతస్తులో సెంట్రింగ్ చెక్కను సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు సురేందర్ ఠాకూర్ కిందపడి మృతి చెందాడు. అక్కడే ఉన్న తన తమ్ముడు రాజేశ్ ఠాకూర్, ఇతర కూలీలు చికిత్స కోసం 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా, అక్కడికి వచ్చిన వారు పరిశీలించి అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వం దవాఖాన మార్చూరీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

రూ. 31,180 నగదు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం

ఆదిబట్ల, జనవరి 12: పేకాట స్థావరంపై మహేశ్వరం జోన్ ఎస్‌వోటీ పోలీసులు దాడి చేశారు. ఇందులో ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి ఆదిబట్ల పోలీసులకు అప్పగించిన ఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మమ్మరాజుగూడెంలోని నా స్పేస్ వెంచర్ ఆఫీస్ గదిలో పేకాట ఆడుతున్న ఆదిబట్ల గ్రామానికి చెందిన నవీన్, యాదగిరి, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, కరుణాకర్, శివ, మహేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 31,180 నగదు, ప్లెయింగ్ కార్డులు 2 సెట్లు, మొబైల్ ఫోన్లు 7 స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని ఆదిబట్ల పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు.

సర్పాలు కనిపిస్తే సమాచారమివ్వండి

పామును వదిలిపెడుతున్న సయ్యఫ్‌ఖాన్

షాద్‌నగర్‌రూరల్, జనవరి 12: షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎక్కడైనా విషసర్పాలు కనిపిస్తే చాలు సమాచారం అందిన వెంటనే మహ్మద్ సయ్యఫ్‌ఖాన్‌ను పిలువాల్సిందే. సర్పాలను పట్టుకుని జనజీవనాలకు దూరంగా వదిలివేయడం అతని హాబి... వివరాల్లోకి వెళ్లితే ఫరూఖ్‌నగర్ చెందిన మహ్మద్ సయ్యఫ్‌ఖాన్ చిన్నతనం నుంచే విషసర్పాల పట్ల ప్రేమను పెంచుకున్నాడు. ఎవరైనా సర్పాలను చంపుతే సహించేవాడు కాదు. ఎలాగైనా విషసర్పాలకు హాని తలపెట్టకుండా వాటిని కాపాడాలని దృఢసంకల్పంతో 4సంవత్సరాల క్రితం నిజామాబాద్‌లో పాములను పట్టుకోవడంలో ప్రత్యేక శిక్షణ పొందాడు. అప్పటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో సుమారు 1200పాములకు పైగా పట్టుకుని దూరంగా వదిలేస్తూ విషసర్పాల పట్ల తన ప్రేమను చాటుతూ అందరికి స్నేక్ రాజాగా మారాడు. సర్పం కనిపిస్తే చాలు తనకు సమాచారం ఇస్తే వాటికి ఎలాంటి హాని కలుగకుండా పట్టుకుని వాటిని దూరంగా వదిలేస్తా.. సమాచారం ఇవ్వాలనుకునే వారు 9110378161ను సంప్రదించాలని మహ్మద్ సయ్యఫ్ ఖాన్ పేర్కొన్నారు.

రెండోరోజూ కొనసాగిన దీక్షలు

చేవెళ్ల రూరల్, జనవరి 12 : శంకర్‌పల్లి మండలం కొండకల్, వెలిమెల శివారులోని లంబాడ గిరిజన ప్రజలు 80 ఎకరాల బిలాదాఖాలా భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజూ కొనసాగాయి. ఆదివారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. పలు రియల్ ఎస్టేట్ కంపెనీ వారు తమకు సంబంధించిన భూములను అన్యాయంగా ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆక్రమణదారులకు వత్తాసు పలుకుందని, తమకు న్యాయం జరిగే వరకు దీక్ష విరమించేది లేదని స్పష్టం చేశారు. దీక్షలో పి.లక్ష్మణ్, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్, రెడ్డి, గోపి, సోనిబాయి, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ నాయకుడు మర్రివాగు రాజు, తండావాసులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న భూ బాధితులు

క్రీడలు నైపుణ్యాలను పెంపొందిస్తాయి

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, జనవరి 12: క్రీడలు నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడుతాయని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కేశంపేట మండలం కాకునూర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుల్లో రాణించాలని, ప్రతి ఒక్కరికీ సామాజిక స్పృహ ఉండాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రమాదేవికోటేశ్వర్, నాయకులు యాదగిరిరావు, జంగారెడ్డి, భూపాల్‌రెడ్డి, జమాల్‌ఖాన్, మురళీ, వెంకటేశ్, రామకృష్ణ, శ్రీను, శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

కడ్తాల్ : యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గడ్డమీదితండా, కోర్చుకొండతండా, గోవిందాయిపల్లి గ్రామాల్లో నిర్వహించిన, క్రికెట్ టోర్నీలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తానన్నారు. అనంతరం క్రీడాకారులకు నిర్వాహకులు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు రాములునాయక్, పాండునాయక్, ఛత్రునాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, నాయకులు రమేశ్, రాందాస్, రాజా, సోమ్లా, శివరాం, బన్సీ, సాయిలాల్, మన్యా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

షీల్డ్‌ను అందజేస్తున్న బీఆర్ఎస్ నేత జెర్కోని రాజు తదితరులు

చెన్నారెడ్డి గూడలో..

మంచాల, జనవరి 12: మండల పరిధిలోని చెన్నారెడ్డిగూడలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రీడోత్సవాలను ఆదివారం డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనుగంటి వెంకటేశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జగన్, ఆర్ స్వామి, ప్రహలాద్, కిషన్ నాయక్, పాండు, వెంకటేశ్, చంద్రయ్య పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి

షాబాద్ : గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడల్లో రాణించాలని మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలో సర్దార్‌నగర్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

యాచారం : క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని యాచారం ఎస్సై మధు అన్నారు. మండల పరిధిలోని ధర్మన్నగూడ గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రీడా పోటీలను యాచారం ఎస్సై మధు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాషయ్య, సీపీఎం నాయకులు అంజయ్య, శ్రీమన్నారాయణ, బాల్‌రాజ్, కామేశ్, శేఖర్, నరేశ్, రామకృష్ణ తదితరులున్నారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : యువత క్రీడలపై దృష్టి సారించాలని మాజీ ఎమ్మెల్యే రాములు, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9, 11, 12 వార్డుల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఇబ్రహీంపట్నం ప్రీమియంలీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండవ బహుమతి కింద రూ.22,222లతో పాటు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు పాల్గొన్నారు.

యాచారం: ధర్మన్నగూడలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై మధు

మంచాల : చెన్నారెడ్డి గూడలో క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న సీపీఎం నాయకులు

పండుగపూట ప్రయాణికుల అవస్థలు

బస్సుల కొరతతో నరకయాతన
కిక్కిరిసిన బస్సుల్లో ప్రయాణం

యాచారం, జనవరి12: పండుగపూట ప్రయాణికులకు రవాణా కష్టాలు తప్పడం లేదు. సంక్రాంతి పండుగకు సొంత ఊరేళ్లేందుకు సరిపడా బస్సులు లేక నానా అవస్థలు పడుతున్నారు. పట్నం నుంచి పల్లెలకు వెళ్లేందుకే నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. కిక్కిరిసిన బస్సుల్లో తప్పని పరిస్థితుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సుల సౌకర్యాన్ని కల్పించడంతో ప్రయాణికుల కష్టాలు రెట్టింపయ్యాయి. హైదరాబాద్ నుంచి నాగార్జున సాగర్ రహదారి గుండా ఆంధ్రప్రదేశ్ వెళుతుండటంతో రద్దీగా మారింది. హైదరాబాద్ నుంచి మాల్, మల్లెపల్లి, దేవరకొండ, నాగార్జునసాగర్‌తో పాటు మాచర్ల, గుంటూరు, నెల్లూరు, చిలుకలూరిపేట, వినుకొండ, మార్కాపురం తదితర ప్రాంతాలకు భారీగా వాహనాలు వెళ్తున్నాయి. దీంతో కూడలిల వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని యాచారం సీఐ నరసింహరావు సూచించారు.

యాచారం బస్టాండ్‌లో బస్సుల కోసం పరుగులు తీస్తున్న ప్రయాణికులు